# BBC LEARNING ENGLISH

## How do I give advice?

*This is not a word-for-word transcript*

**సౌమ్య**

హాయ్ ! 'How do I...' కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ..

**Sian**
And I'm Sian. Hello, everybody.

**సౌమ్య**

ఈ కార్యక్రమంలో, స్నేహితులకు సలహాలు ఇవ్వడంలోని వివిధ పద్ధతులను తెలుసుకుందాం. ముందుగా, ఇంగ్లిష్ నేర్చుకోవడం గురించి కొందరు ఇస్తున్న సలహాలు విందాం. మొత్తం అర్థం కాకపోయినా కంగారుపడకండి. మరేం ఫరవాలేదు...నేను మీకు సహాయం చేస్తాను. ప్రస్తుతానికి అన్నీ విని, అన్నిటికన్నా ఏది ఉత్తమమైన సలహా అని మీరనుకుంటున్నారో చెప్పండి.

You should write a diary in English.

How about watching films in English?

You have to visit BBC Learning English.

**సౌమ్య**

విన్నారు కదా! అందులో కొన్ని మంచి ఉపయోగకరమైన చిట్కాలున్నాయి. ఇంతకీ, ఉత్తమమైన సలహా ఏదో నిర్ణయించుకున్నారా లేదా? So, Sian, సలహాలివ్వడంలో వాడే భాష గురించి మాట్లాడుకుందామా?

**Sian**
Yes! The first speaker used the verb 'should'. This is very common for giving advice.

**సౌమ్య**

అవును. 'Should' తరువాత ఏం పదం వచ్చిందో గమనించారా? ఒక్క క్రియాపదమే వచ్చిందా? లేక 'to' తో కూడిన క్రియాపదం వచ్చిందా?

**Sian**
Let's listen again and find out.


© British Broadcasting Corporation 2018

'You should write a diary in English.'

**Sian**
Yes, they used the verb 'write' without 'to'. So after 'should' you just need the verb, no 'to'.

**సౌమ్య**

So, 'should' తరువాత 'to' రావక్కర్లేదన్న మాట.

**Sian**
Now, let's quickly practise the pronunciation together! Repeat after me: 'should'.

'should write'

'You should write a diary.'

OK, great! So now let's look at another way to give advice – we also heard 'how about..?'

**సౌమ్య**

Yes…కానీ, 'how about'? తరువాత ఏమొచ్చిందో గమనించారా?

**Sian**
Let's listen again and find out.

'How about watching films in English?'

**Sian**
So, they used the verb 'watching'. So after 'how about' you need the verb with 'ing'.

**సౌమ్య**

That's right, ఇక్కడ క్రియాపదానికి 'ing' చేర్చాలన్న మాట. 'verb' + ing. ఉచ్చారణ చూసుకోండి…ఇది ప్రశ్న కాబట్టి చివర్లో గొంతులో ప్రశ్నార్థకం పలకాలి.

**Sian**
Let's quickly practise the pronunciation together! Repeat after me: 'How about watching films?

**సౌమ్య**

Great – మనకి, సలహాలు ఇవ్వడంలో ఇంకో పద్ధతి మిగిలిపోయింది కదూ?


© British Broadcasting Corporation 2018

**Sian**
That's right – 'have to'. But this is much stronger.

**సౌమ్య**

So, 'have to' అనేది ఎప్పుడు వాడతామంటే...మన చెప్పేది అవతలివాళ్ళు తప్పకుండా చెయ్యాలి అనుకున్నప్పుడు 'have to' అంటాం. మళ్ళీ విందాం.

'You have to visit BBC Learning English.'

**సౌమ్య**

So, 'have to' అనేది (infinitive) verb కు ముందు వస్తుందన్నమాట! దీని ఉచ్చారణ కూడా ఎలా ఉంటుందో చూద్దామా?

**Sian**
Yes, so 'have' and 'to' together are pronounced /hafta/. Repeat after me: 'hafta'.

'You hafta visit.'

**సౌమ్య**

Thanks, Sian. సలహాలు ఇవ్వడంలో మంచి మంచి పద్ధతులు నేర్చుకున్నాం కదా! ఇంక అభ్యాసం చెయ్యాల్సిన సమయం వచ్చేసింది.
ముందు, ఇతని సమస్యేమిటో విందాం.

'I have a really bad headache.'

**సౌమ్య**

OK, so 'headache' అంటే తలనొప్పి. ఇప్పుడు అతనిని మందులేమైనా తీసుకోమని.. 'take some medicine' సలహా ఇవ్వండి – ఇక్కడ 'should' అనే క్రియ ఉపయోగించొచ్చేమో చూడండి! Sian సలహా విన్నాక మీ జవాబు తో కంపేర్ చేసుకుని చూడండి.

**Sian**
You should take some medicine.

**సౌమ్య**

Did you say the same? ఇప్పుడు ఈమె సమస్య ఏమిటో విందాం.


© British Broadcasting Corporation 2018

I really want to get fit.

**సౌమ్య**

OK, so 'get fit' 'అంటే 'దృఢంగా అవ్వడం'. ఆమెకు జిమ్‌లో చేరమని సలహా ఇవ్వగలరా? ఈసారి 'how about?' వాడి చూడండి. తరువాత Sian చెప్పింది విని మీ జవాబు సరిచూసుకోండి.

**Sian**
How about joining a gym?

**సౌమ్య**

Did you say the same?

**Sian**
Ok, so now you know how to give advice to your friends**. I think you should** practise this now – find a friend and give them some advice – nicely!

**సౌమ్య**

Good idea! And **how about** joining us next week for more great episodes of 'How do I…'? Bye!

**Sian**
Bye!


© British Broadcasting Corporation 2018